నవభూమి
నల్లగొండ
అనుబంధం
25 అక్టోబర్,2024 శుక్రవారం పేజీలు:3
www.epaper.navabhoomi.in



# నినాదాలు..నిరసనలు




**రామన్నపేట, –నవభూమి:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో సిమెంటు పరిశ్రమ ఏర్పాటుపై బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు.ఎన్జీవోలు, స్వచ్ఛంద సంస్థల పేరిట స్థానికేతరులను రప్పించారనే సమాచారంతో అఖిలపక్ష నాయకులు వారిని గుర్తించి వెనక్కి పంపించారు. ఈ సమయంలో కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కంపెనీ ఏర్పాటు చేయొద్దని, అభిప్రాయ సేకరణలో స్థానికులకే అవకాశం ఇవ్వాలని నాయకులు ఆందోళన చేశారు. అదనపు కలెక్టరు బెన్‌షాలోమ్ ఆందోళనకారులకు సర్దిచెప్పారు.ప్రారంభంలో కంపెనీ ప్రతినిధులు ప్రసంగించే ప్రయత్నం చేయగా.. అఖిలపక్ష నాయకులతో పాటు మహిళలు, యువకులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. సంస్థ ప్రతినిధి భాస్కరరావు పరిశ్రమ ఏర్పాటు లక్ష్యాన్ని వివరిస్తూ.. రూ.1400 కోట్ల వ్యయంతో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును ప్రతిపాదించామని, ముడి సరకంతా దూర ప్రాంతాల నుంచి తీసుకువస్తామని, ఇక్కడ గ్రైండింగ్ మాత్రమే జరుగుతుందని, ఎలాంటి కాలుష్య సమస్య ఉండదని చెప్పారు.పరిశ్రమ ఏర్పాటు అయితే 180 మందికి ఉద్యోగాలు లభిస్తాయని.. నిర్మాణ సమయంలో 1500–2000 మందికి ఉపాధి లభిస్తుందని వివరించారు. అనంతరం అదనపు కలెక్టరు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. కొంతమంది నల్ల దుస్తులు ధరించి, మరికొందరు అర్ధనగ్న ప్రదర్శనలతో తమ నిరసన తెలియజేశారు.రామన్నపేటలో సిమెంటు పరిశ్రమ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వొద్దని, డ్రైపోర్టు ఏర్పాటుకు భూసేకరణ చేసి ఇప్పుడు సిమెంటు పరిశ్రమ ఏర్పాటు చేయడం సమర్థనీయం కాదని ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. ప్రజారోగ్యాన్ని దెబ్బతీసే సిమెంటు పరిశ్రమ ఏర్పాటుకు తాము వ్యతిరేకమని, కొత్తగా కాలుష్యాన్ని వెదజల్లే సిమెంటు పరిశ్రమను ఏర్పాటు చేస్తే ప్రజారోగ్యంతో పాటు వ్యవసాయ రంగం, చేతి వృత్తులు నిర్వీర్యం అవుతాయని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.డి.జహంగీర్ అభిప్రాయపడ్డారు. రామన్నపేటలో సిమెంటు పరిశ్రమ ఏర్పాటుతో వ్యవసాయ రంగం పూర్తిగా దెబ్బతింటుందని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు, సిరిపురం గ్రామానికి చెందిన మేక అశోక్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమ ప్రజల జీవనవిధానంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి అన్నారు.ప్రజల అభిప్రాయాలను రికార్డు చేశామని, సంబంధిత నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని అదనపు కలెక్టరు షాలోమ్ ప్రకటించడంతో సమావేశం ముగిసింది. అనంతరం బెన్‌షాలోమ్ వాహనాన్ని స్థానికులు అడ్డుకొని నివేదిక బహిర్గతం చేయాలన్నారు. పోలీసులు వారిని చెదరగొట్టారు. డీసీపీ రాజేశ్‌చంద్ర, అదనపు డీసీపీ లక్ష్మీనారాయణ శాంతిభద్రతలను పర్యవేక్షించారు.10 మంది సీఐలు, 20 మంది ఎస్సైలు, 200మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏసీపీలు మధుసూదన్‌రెడ్డి, రవికిరణ్‌రెడ్డి, సీఐ ఎన్.వెంకటేశ్వర్లు, ఎస్సై పి.మల్లయ్య పాల్గొన్నారు. చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్‌రెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి అధికారి సంగీత, నర్సింహ, జల్లెల పెంటయ్య, వెంకట రాజిరెడ్డి, మల్లేశం, మహేందర్‌రెడ్డి, మల్లేశం, శ్రీనివాస్, ఎం.ఏ.మజీద్, నర్సింహ, గోదాసు శిరీష, గంగుల రాజిరెడ్డి పాల్గొన్నారు.

# నిరుపేదలకు చేనేత కార్మికులకు అండగా నిలుస్తా



2

## ఎంసిపిఐయు ఆధ్వర్యంలో

# ఓంకార్ వర్ధంతి




**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 24:–** నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, మాజీ శాసనసభ్యులు, ఎంసిపిఐయు నిర్మాత అమరజీవి మద్దికాయల ఓంకార్ 16 వ వర్ధంతి సభ ఎంసిపిఐయు నల్గొండ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ అధ్యక్షతన గురువారం మిర్యాలగూడలో జరిగింది ఈ సందర్భంగా ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, ఎఐకెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య, ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి కాశి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దిరావత్ మోహన్నాయక్ మాట్లాడుతూ ఓంకార్ నీతి నిజాయితీ విలువలకు ఆదర్శాలకు త్యాగాలకు నిలువెత్తు రూపమన్నారు. ఓంకార్ ఆశయ సాధన కొరకు ఎంసిపిఐయు కార్యకర్తలు అంతా పోరాడాలన్నారు. సిద్ధాంతాలకు విలువలకు కిలోదకాలు ఇచ్చి స్వార్థపూరిత ఆలోచనలతో పేద, మధ్య తరగతి ప్రజలను నేటి పాలకులు దోసుకుంటున్నారని ఇబ్బందులు పెడుతున్నారన్నారు. పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ఓట్లు సీట్లు అధికారం లక్ష్యంగా కాకుండా ప్రజాసమస్యలపై పోరాటాలే పరిష్కార మార్గమన్నారు. ఎర్రజెండా చేత పట్టుకొని మొక్కవోని దీక్షతో అనేక ఆటుపోట్లు నిర్బంధాలు ఎదురైన నిలబడి ముందుకు సాగిన గొప్ప నాయకుడు మద్దికాయల ఓంకార్ అన్నారు కష్టజీవుల రాజ్యం కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎంసిపిఐయు కార్యకర్తలంతా ముందుకు సాగాలని అన్నారు. నవంబర్ 7న హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎంసీపీఐయు ఆర్ఎంపిఐ జాతీయ కమిటీల ఆధ్వర్యంలో జరిగే సెమినార్ ను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా నాయకులు జ్యోతి భరత్ కిరణ్, చంద్రకళ, ఆశీర్వాదం, వీరయ్య, ఉప్పలమ్మ, మల్లేష్, రవి, హరీష్, ప్రశాంత్, మురళి, సైదమ్మ, కరుణ, సందీప్, అనసూర్య, సాలమ్మ, శీను పాల్గొన్నారు

# అన్నను హత్య చేయించిన తమ్ముడు



2

# విద్యుదాఘాతానికి గురై కౌలు రైతు మృతి



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 24:-** మిర్యాలగూడ మండలం రుద్రారం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ నల్లగంతుల ఎల్లయ్య (40)అదే గ్రామానికి చెందిన రత్నమాల పొలం కౌలుకు చేస్తున్న పొలంలో మోటరు ఆన్ చేసేందుకు గురువారం ఉదయం 11 గంటలకు వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుతాఘాతానికి గురి కావడంతో మిర్యాలగూడ జ్యోతి హాస్పిటల్ కు తీసుకు రాగా డాక్టర్ పరిశీలించి మరణించాడని తెలిపారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుని భార్య రేణుక ఇచ్చిన దరఖాస్తుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లోకేష్ తెలిపారు. మృతునికి ఇద్దరూ కుమార్తెలు స్వప్న, స్వాతి లున్నారు.

# అకాల వర్షాలతో పంట నష్టపోయిన ప్రతీ రైతుకు పరిహారం చెల్లిస్తాం

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ అక్టోబర్ 24:-**మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి, మాడుగులపల్లి మండలాల్లో అకాల వర్షాల వల్ల పంట నష్టం జరిగిన పంట పొలాలను వ్యవసాయ శాఖ అధికారులతో కలసి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ రైతులతో కలసి నష్టపోయిన పంటలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కు వీడియో కాల్ ద్వారా జరిగిన పంట నష్టాన్ని చూపించి నష్టపోయిన ప్రతీ రైతులు న్యాయం జరిగే విధంగా వారికి తగిన నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ రైతులు ఎవ్వరూ అధైర్య పడవద్దని నష్టం జరిగిన ప్రతీ రైతుకి మేము అండగా ఉండి తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు కష్టాల్లో ఉన్నారంటే ఎక్కడిదాకా నైనా వెళ్ళడానికి మేము సిద్ధంగా ఉన్నామని రైతులకు ధైర్యం ఇచ్చారు. అలాగే నష్టపోయిన ప్రతీ ఒక్క రైతు వివరాలు సేకరించి ఉన్నత అధికారులకు తెలియజేయాలని వారితో పాటు వచ్చిన అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీ ఏ బి. దేవ్ సింగ్, ఎంఎఓ డి. సైదా నాయక్, కాంగ్రెస్ నాయకులు టీ.అర్జున్, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..







### నిరుపేదలకు చేనేత కార్మికులకు అండగా నిలుస్తా

# టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ తడక రమేష్

- తడక రమేష్‌ని సన్మానిస్తున్న లబ్ధిదారులు
- రానున్న రోజుల్లో మరింతమంది నిరుపేదలకు అండగా నిలిచేందుకు
- సిద్ధంగా ఉన్నానని టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ తడక రమేష్ అన్నారు












**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 24** పురపాలక కేంద్రంలో గురువారం టై అండ్ డై రజత ఉత్సవ భవనంలో చేనేత జన సమాఖ్య ఆధ్వర్యంలో ఐదుగురు నిరుపేద కార్మికులకు త్రిఫ్ట్ ఫండ్ స్కీం కోసం పూర్తిస్థాయిలో తన సొంత డబ్బులను చెల్లించి నేడు అవి రెట్టింపు పై తిరిగి వచ్చిన నేపథ్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధి పొందిన చేనేత కార్మికులు, వివిధ సంఘాల నాయకులుఆయనను ఘనంగాసన్మానించగా అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాడు నేను అందించిన చిరు సహాయం నేడు ప్రభుత్వ పొదుపు కలిపి కార్మికులకు సుమారు ఒక్కొక్కరికి 60 వేల రూపాయలు రావడం ఎంతో సంతోషించా దగ్గవిషయమని ఆయన తెలిపారు. అతి నిరుపేదలైన కార్మికులు కోసం తనవంతుగా పూర్తిస్థాయిలో వారికి నా వంతుగా అందించి నా సహాయం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని ఆయన తెలిపారు. నేను అందించిన ప్రేరణ నాతో నాతో కాకుండా మరింత మంది నిరుపేద చేనేత కార్మికులు ఆదుకోవడంలో దాతలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికే టి ఆర్ ఫౌండేషన్ ద్వారా నిరుపేదైన విద్యార్థులు చదువుతోపాటు గ్రామంలో మృతి చెందిన చేనేత కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తున్నానని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవలందించడంలో ముందు ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత జన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చింతకింది రమేష్, మార్కండేయ స్వామి దేవాలయ చైర్మన్ సీతా సత్యనారాయణ, కౌన్సిలర్ భోగభానుమతి విష్ణు,జిల్లా చేనేత జన సమైక్య అధ్యక్షులు కర్నాటి పురుషోత్తం, చేనేత కార్మిక చీరల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ రాపోలు శ్రీనివాస్, సిల్క్ యారాన్ అధ్యక్షుడు సూరపల్లి రవీందర్, చేనేత వుకార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, కాంగ్రెస్ మహిళ పట్టణ అధ్యక్షురాలు మెరుగు శశికళ, ఏ కే ఎల్ బి మార్కెట్ అధ్యక్షుడు గుండు శ్రీరాములు, టై అండ్ డై ప్రధాన కార్యదర్శి మస్కూరి నరసింహ, ఉపాధ్యక్షులు కుడికాల రామ్ నరసింహ, జిల్లా చేనేత జన సమైక్య ప్రధాన కార్యదర్శి ఆటిపాముల మహేందర్, చేనేత కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు భారత భూషణ్, నాయకులు ఈపూరి విష్ణు, ఏలే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# భూ వివాదంలో అన్నను హత్య చేయించిన తమ్ముడు

**మిర్యాలగూడ, -నవభూమి:** భూ వివాదంతో సొంత అన్నను తమ్ముడు సుపారి గ్యాంగ్‌తో కిరాతంగా హత్య చేయించిన ఘటన నల్గొండ జిల్లా మాడ్గులపల్లి మండలం నారాయణపురం గ్రామంలో ఈ నెల 16న చోటు చేసుకున్నట్లు మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు తెలిపారు. డీఎస్పీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. గ్రామానికి చెందిన కాకునూరి నరసింహకు ముగ్గురు కుమారులు లింగయ్య, కొండయ్య(64), శ్రీను ఉన్నారు. 20 ఏళ్ల క్రితం కొండయ్య, శ్రీను కలిసి అన్న లింగయ్య పేరుతో ఆరు ఎకరాల భూమిని కొనుగోలు చేసి పట్టాచేశారు. కొద్దిరోజుల క్రితం లింగయ్య మరణించగా అతడి పేరిట ఉన్న భూమిని కాకునూరి శ్రీను పట్టా మార్పిడి చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న కొండయ్య గ్రామ పెద్దలు, బంధువుల వద్ద పంచాయితీ పెట్టించారు. దీంతో కాకునూరి శ్రీను తన అన్న కొండయ్యను అడ్డు తప్పించుకోవాలని భావించి పాత నేరస్థులు వేముల నాగరాజు, పందిరి లింగస్వామిలను సంప్రదించి రూ.5 లక్షలకు హత్యచేసేలా సుపారి ఇచ్చాడు. సుపారి గ్యాంగు సభ్యులు కొద్దిరోజులుగా కొండయ్య కదలికలపై రెక్కీ నిర్వహించి ఈనెల 16న ఇంట్లో ఉన్న కొండయ్యను కత్తితో పొడిచి ఆటోలో ఎక్కించుకుని పోతుండగా గ్రామస్థులు అడ్డుకోగా అక్కడే కొండయ్యను పడేసివెళ్లారు. ఈ నెల 22న పోలీసులు హత్య కేసు నిందితులు కాకునూరి శ్రీను, వేముల నాగరాజు, పందిరి లింగస్వామి, చీరాల సురేష్, జిట్టబోయిన వెంకన్నలను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద ఆటో, 5 చరవాణులు, రూ.15వేల నగదు, కత్తి స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు పంపుతున్నామన్నారు. నేరస్థులను అదుపులోకి తీసుకున్న సీఐ వీరబాబు, ఎస్సై కృష్ణయ్య సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.



# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 24** మృతురాలి కుటుంబ సభ్యులకు బియ్యాన్ని అందజేస్తున్న ఎస్పీ ఫౌండేషన్ సభ్యులు.భూదాన్ పోచంపల్లి మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన కతారాశి పుష్ప ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా గురువారం వారి కుటుంబాన్ని ఎస్పీ ఫౌండేషన్ ఫౌండర్స్ శ్రీనివాస్ రెడ్డి , విష్ణువర్ధన్ రెడ్డి పరామర్శించివారి కుటుంబానికి వంద కేజీల బియ్యాన్ని అందజేశారు. వీరితోపాటు చింతల ఉపేందర్, శెట్టి సురేష్, పెద్దిరెడ్డి వెంకటేష్, మొగిలిపాక ప్రసాద్, పెద్దిరెడ్డి మహేందర్, గరిసె మురళి, ఏపూరి రాజశేఖర్, గరిసే శంకర్, నరసింహ, అంజయ్య, వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

# ఫొటో గ్రాఫర్ నాగయ్య పార్థివ దేహానికి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల నివాళులు

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే బిఎల్ఆర్ లక్ష, మాజీ ఎమ్మెల్యే రూ.25వేల సహాయం

**మిర్యాలగూడ అక్టోబర్ 24:-** ప్రెస్ ఫోటోగ్రాఫర్ పి.నాగయ్య పార్థివ దేహానికి నివాళులు పలువురు అర్పించారు, రూ.2.26లక్షలు అందించారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కుటుంబ సభ్యులను పరామర్శించి లక్ష రూపాయల మేర సహాయమందించారు. ఆయన కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టీ. అర్జున్, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తనయుడు సిద్ధార్థ రూ.25వెలు, రూరల్ ఎస్ఐ లోకేష్ రూ.5వేలు, జర్నలిస్టులు, ఇతరులు 101 మంది లక్ష రూపాయల మేర ఆర్థిక సహాయమందించారు. మాజీ ఎమ్మెల్యేలు తిప్పన విజయసింహారెడ్డి, జూలకంటి రంగారెడ్డిలు, జర్నలిస్టులు మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు.







# మిర్యాలగూడలో నీటి ట్యాంకుల నిర్మాణానికి స్థలాలు కేటాయించాలని కలెక్టర్‌కు లేఖ

## మున్సిపల్ డిఇఇ వెంకన్న

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 24:-** మిర్యాలగూడ పట్టణంలో రక్షిత మంచినీటి పథకం కోసం 5 నీటి నిల్వ ట్యాంకుల మిర్మాణానికి స్థలం కేటాయించాలని మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ నల్లగొండ జిల్లా కలెక్టర్ కు గురువారం లేఖ రాశారని మున్సిపల్ డిఇఇ వెంకన్న సోషల్ మీడియాలో తెలిపారు. పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో 400 కిలో లీటర్ల ట్యాంకు కోసం 1,000 చదరపు గజాలు, ఎన్ఎస్పి క్యాంపు సమీపంలో గీతా మందిర్ వద్ద 500 కీలో లీటర్ల ట్యాంకుకు 1,000 చదరపు గజాలు, తాళ్ళగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 600 కిలో లీటర్ల టాంకుకు 1,000 చదరపు గజాలు, నండిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 650 కిలో లీటర్ల ట్యాంకుకు 1,000 చదరపు గజాలు, మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో 650 కిలో లీటర్ల ట్యాంకుకు 1,000 చదరపు గజాలు కేటాయించాలని లేఖలో పేర్కొన్నారు. అమృత్ 2.0 పథకం కింద ట్యాంకులు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. భూమి కేటాయింపు జరిగిన వెంటనే పనులు చేపడతామని తెలిపారు.

# పల్లెవించిన పంట..!

**మేళ్లచెరువు –నవభూమి:** చదివింది వ్యవసాయ డిప్లొమా.ఉన్నత చదువులకు అమెరికాలో అడ్మిషన్ వచ్చింది.రూ.కోటి వరకు ఖర్చు వచ్చేలా ఉండటంతో అంత భారం కుటుంబంపై వద్దనుకున్నాడు. ఇదే అర్హతతో హైదరాబాద్‌లోని ఒక వ్యవసాయ క్షేత్రం మేనేజరుగా కుదిరాడు. ఉద్యోగంలో ప్రవేశించిన నెల రోజుల్లోనే చేదు అనుభవం ఎదురవడంతో ఇంటిదారి పట్టాడు. తమ భూమిని కాపాడుకుంటూనే ఆర్థిక వనరులు సృష్టించుకోవాలని సంకల్పించాడు. ఆ దారిలోనే ముందడుగు పడింది. అంతేకాదు.. తనలాగా ఎవరైనా సేంద్రియ సాగుపై ఆసక్తి చూపితే.. వారికీ ఉచితంగా శిక్షణనిప్పిస్తానంటున్న ఈ యువకుడి పేరు పల్లె భరత్‌రెడ్డి. స్వగ్రామం చింతలపాలెం.కూరగాయల తోటలో సొర, బీరకాయలు ప్రయాణం సాగిందిలా..సాగు పద్ధతులపై పట్టుకోసం ఒక క్షేత్రంలో ఉద్యోగంలో చేరా. అక్కడ వీడియోలు తీస్తుంటే ఉద్యోగం నుంచి తొలగించారు. పట్టణాల్లో మాదిరి మా ఇంటి దగ్గర సేంద్రియ వ్యవసాయంతో సంపాదించుకోవచ్చని ఇంటికొచ్చా. అరెకరంలో ప్రయోగాత్మకంగా కూరగాయల తోట వేశా. బావుంది. ప్రస్తుతం దొండ, ఎర్రబెండ, వంగ, సొర, బీర, పచ్చిమిర్చి పండిస్తున్నా. రెండ్రోజులకొకసారి పది కిలోల దిగుబడి వస్తుంది. ఏరోజుకారోజు కోసి వాట్సప్ గ్రూప్‌లో పెట్టగానే ఆర్డరొస్తుంది. అలవాటయ్యేందుకు హెూం డెలివరీ ఇస్తున్నా. ఐదారు కిలోలైతే పది కిలోమీటర్ల వరకు వెళ్లి ఇస్తున్నా. పొలం దగ్గరకూ వచ్చి తీసుకెళ్తున్నారు. ఏవైనా మార్కెట్ ధరకే ఇస్తున్నా.సొంతూళ్లోనే ఉద్యోగంలా..మా ఇంట్లో ఆవులు ఉన్నాయి. తోటలో మొక్కల ఎదుగుదలకు ఎరువుగా ఆవు పేడ వాడతా. ఇంకా డైరెక్టర్ ఆఫ్ ఆర్గానిక్ అగ్రికల్చర్ వారు తయారు చేసిన వేస్ట్ డీకంపోజరును తెచ్చుకున్నా. దాన్ని నీళ్లలో కలుపుకొని ఐదు రోజులు నిల్వ చేసి మొక్కల తొలి దశలో దాన్ని స్ప్రే చేస్తుంటా. నాణ్యమైన దిగుబడికి ఆవు పేడతోనే తయారు చేసిన ఘన జీవామృతాన్నీ వాడతా. తెగులు వస్తే నీమాస్త్రం చల్లుతా. సొంతూళ్లోనే ఉద్యోగంలాగా ఇలా సాగు చేసుకోవచ్చు. భూమిని రసాయనాల బారి నుంచి కాపాడుకోవచ్చు. ఆదాయం కూడా లభిస్తుంది. నేనూ ఈ లక్ష్యంతోనే చేస్తున్నా. ఫ్రెండ్స్ ఆర్గానిక్ ఫాం అని సామాజిక మాధ్యమ ఛానల్‌ను పెట్టా. నాలాంటి వారికి ఉచితంగానే శిక్షణనిప్పిద్దామనేది ఉద్దేశం.





# యాదాద్రిలో.. కార్తిక మాసోత్సవాలకు సన్నాహాలు



**యాదగిరిగుట్ట, –నవభూమి:** హరిహరులకు ప్రీతికరమైన మాసం కార్తికం. వైష్ణవ, శైవ ఆరాధకులు అత్యధిక సంఖ్యలో హరి, హరులను దర్శించుకొని పూజలు చేపడతారు.పుణ్యస్నానం, దీపారాధన, తులసీ పూజ, శ్రీసత్యనారాయణస్వామి వ్రత నిర్వహణతో పాటు ప్రదక్షిణ మొక్కులు తీర్చుకుంటారు. ప్రముఖ వైష్ణవ క్షేత్రమే అయినా.. యాదాద్రిలో శివాలయం నిత్య పూజలతో శైవ ఆరాధకులకు ఆధ్యాత్మికతను అందిస్తోంది. వచ్చే నెల 2 నుంచి మొదలయ్యే కార్తిక మాసోత్సవాల నిర్వహణకు హరిహర క్షేత్రమైన యాదాద్రి వివిధ ఏర్పాట్లతో సంసిద్ధమవుతోందని ఆలయ ఈవో భాస్కర్‌రావు తెలిపారు.పుణ్యస్నానాలు..కార్తిక ఆరాధనలో పాల్గొనేందుకు ముందస్తుగా భక్తులు పుణ్యస్నానాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. ఇందుకు కొండకింద లక్ష్మి పుష్కరిణిలో అవసరమయ్యే వసరుల ఏర్పాట్లు చేపట్టేందుకు దేవస్థానం సివిల్ విభాగం బాధ్యత వహించనుంది. కొండపైన విష్ణు పుష్కరిణిలో దంపతుల స్నాన సంకల్పానికి ఏర్పాట్లు చేశారు.కార్తిక దీపారాధనకు కొండపైన ప్రధాన ఆలయ మాడ వీధిలో, శివ సన్నిధితో పాటు కొండకింద లక్ష్మి పుష్కరిణి చెంత నిర్వహణకు ఏర్పాట్లు త్వరలోనే చేపడతారు.అన్నప్రసాదం..క్షేత్రసందర్శనకు వచ్చే భక్తులకు స్వామి అన్నప్రసాదం నూతన భవనంలో కల్పించేందుకు కృషి చేస్తున్నారు. ప్రస్తుతం వెయ్యి మందికి అందజేస్తున్న అన్నప్రసాదాన్ని కొత్త భవనంలో మరో వెయ్యి మంది భక్తులకు పెంచి నిత్యం రెండు వేల మంది భక్తుల ఆకల్ని తీర్చేందుకు దేవస్థానం నడుం బిగిస్తోంది.ప్రసాదాల కొనుగోలుకు భక్తులు ఇక్కట్లు పడకుండా అదనపు కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. కొండపై బస్‌స్టేషన్, కొండ కింద ఆధ్యాత్మిక వాడలోని బస్టేషన్‌లో కౌంటర్లు ఏర్పాటవుతాయి.సామూహిక వ్రతాలు..యాదాద్రి క్షేత్రంలో సామూహికంగా శ్రీసత్యనారాయణస్వామి వ్రతాల నిర్వహణకు కొండకింద ఆధ్యాత్మిక వాడలోని వ్రత మండపాన్ని తీర్చిదిద్దే పనులు మొదలయ్యాయి. 600 వ్రత పీటలను సిద్ధం చేస్తున్నారు. వ్రత మండపం వద్ద సిమెంట్ ఫ్లోరింగ్, టైల్స్ వేసే పనులను వైటీడీఏ ద్వారా చేపట్టారు. ఇంకా అవసరమయ్యే వసరుల కల్పనకు నిర్ణయించారు.

# యువ తేజం.. సేవా పథం

**రామన్నపేట, –నవభూమి:** ఆర్థికంగా చేయూతనిస్తూ...నీర్నెంలలో కొందరు యువకులు జాంబవ మహాసేన అనే సేవా సంస్థను 2021లో ఏర్పాటు చేశారు. 74 మందితో ప్రారంభమైన ఈ సంస్థలో ప్రస్తుతం 139 మంది సభ్యులు ఉన్నారు. సొంతంగా నిధులు సమకూర్చి పిల్లలు లేని వృద్ధులు, పేదరికంతో ఇబ్బందులు పడుతున్న వారు, అనారోగ్యంతో గుర్రై చికిత్స పొందుతున్న వారిని గుర్తించి ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు ముందుకు వస్తున్నారు. రూ.10 వేలు నుంచి రూ.20వేలకు పైగా ఆర్థిక సాయం చేస్తున్నారు. ఇప్పటి వరకు రామన్నపేట, నీర్నెంల తదితర గ్రామాల్లో పదికి పైగా కుటుంబాలకు రూ.2లక్షలకు పైగా ఆర్థిక సాయాన్ని అందించామని సంస్థ సభ్యుడు నోముల యాదగిరి పేర్కొన్నారు.ఆకలి తీరుస్తున్న ఆపద్బాంధవులు దయనీయ స్థితిలో ఉన్న పేదల ఆకలి తీర్చాలనే లక్ష్యంతో పోలీస్ ఉద్యోగి జబ్బు వెంకటేశ్ ఆపద్బాంధవులు ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశారు. సంస్థ లక్ష్యాన్ని తెలుసుకున్న మండలంలోని కక్కిరేణి తదితర గ్రామాలకు చెందిన పలువురు యువకులు ఇందులో సభ్యులుగా చేరారు. కుటుంబ పెద్ద దిక్కు కోల్పోయి ఇబ్బందులు పడుతున్న వారితో పాటు నిరుపేదల సమాచారం తెలుసుకుని వారి కుటుంబాలకు బియ్యం, నిత్యావసరాలు, కూరగాయలు, కొంత ఆర్థిక సాయాన్ని అందిస్తున్నారు. ఇప్పటి వరకు దుబ్బాక, వెల్లంకి, నీర్నెంల, లక్ష్మాపురం, పల్లివాడ, మునిపంపుల తదితర గ్రామాల్లో 25కి పైగా కుటుంబాలకు సాయం అందించారు. మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలని కుట్టుమిషన్లు పంపిణీ చేశారు.

